మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 219 | కర్నూలు | ఆదివారం సెప్టెంబర్ 07 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## యూఎస్ టారిఫ్స్ వేళ భారత్ కీలక నిర్ణయం..

### ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన



విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు తెలిసింది.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

### జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ
### ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్6 : జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు



తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు. రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## మాతృభాషతో చదువు, ఉద్యోగాల అనుసంధానం

### అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గుతుంది
### తూమాటి దోణప్ప వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య

విజయవాడ,సెప్టెంబర్6 ): చదువు, ఉద్యోగాలను మాతృ భాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు నగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయ వాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమి సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినంద నలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు.



## పులకించిన భక్తజనం

### శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం
### ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
### మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి



హైదరాబాద్,సెప్టెంబర్6: వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయ*కుడికి ఉత్సవ సమితి నిర్వాప-కులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయ*-త్ర వైభవంగా ప్రారం భమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు.

## రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31కి అందుబాటులోకి రానున్నాయి

### కర్నూలు టిడ్కో గృహ సముదాయానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
### మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ
### కర్నూలు టిడ్కో 10 ఎకరాల్లో పారిశ్రామిక వాడ
### పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్





కర్నూలు,సెప్టెంబర్ 6 (శ్రీచక్ర): రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ కర్నూలు టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 వ తారీకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ కర్నూలు శివారులో ఉన్న టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన సందర్భంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ...2014-19 మధ్యకాలంలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 7 లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా అందులో 5 లక్షల గృహాలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తీసుకొని 4 లక్షల 74 వేల గృహాలకు టెండర్లు పిలవడం జరిగిందని పనులు మొదలయ్యాయని తెలిపారు. ఆ తర్వాత 2019 లో వచ్చిన ప్రభుత్వం దానిని 2 లక్షల 61 వేలు మాత్రం చాలని కుదించింది. సింగపూర్, మలేషియా, జపాన్, చైనా, రష్యా మొదలగు అభివృద్ధి చెందిన దేశాలలో షేర్ వాల్ టెక్నాలజీ తో గృహాలు నిర్మాణాలు చేస్తారని అదే టెక్నాలజీని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని ఆలోచించింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రిని ఐన నాకు ఒక మహిళ తన భర్త,పిల్లలతో సుఖంగా సంతోషంగా ఉండేందుకు అవసరమైన ఇంటిని నిర్మాణం చేయమని ఖర్చుకు వెనకాడొద్దు అని నన్ను ఆదేశించడం జరిగింది. అప్పుడే భారతదేశంలో ఎక్కడ జరగని నిర్మాణాలతో టిడ్కో గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ గృహాలలో "ఏ" గ్రేడ్ వర్టిఫైడ్ టైల్స్, కిచెన్ లో గ్రానైట్ బండ, అవసరమైన చోట అటకలు, వాల్ పుట్టి,షేర్ వాల్స్ మొదలగు సౌకర్యాలతో గృహ నిర్మాణం చేయడం జరిగిందని, సౌకర్యవంతమైన రోడ్లు, డ్రైనేజీ పార్కులు, కమ్యూనిటీ హాల్, స్కూలు మొదలగు వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వీటిని పాటించకుండా మేము అత్యున్నత స్థాయి రంగులు వేయించగా వాటిని పక్కన పెట్టేసి తమ పార్టీ రంగులు వేశారని, ఇప్పుడు మాకు ఖాళీ ఖజానా అప్పజెప్పడము జరిగిందని మంత్రి తెలిపారు. 10 లక్షల కోట్లు అప్పు రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది ప్రజల నుండి వచ్చే పన్నులు అప్పులు తీర్చడానికి సరిపోతున్నది అని తెలిపారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ ఉన్నారని, ప్రభుత్వం వచ్చిన వెంటనే మూతబడిన పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను తెరిపించి నడిపిస్తున్నామని మరియు ఇంకా 70 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని కర్నూలు జిల్లాలో రెండు నెలలలో మరికొన్ని అన్న క్యాంటీన్ లు పనిచేస్తాయని మంత్రి తెలిపారు , కర్నూలులో పదివేల టిడ్కో గృహాలు ఇందులో 40 వేల మంది నివాసయోగ్యంగా ఉండే టౌన్షిప్ ను గత పాలకులు ఆపేశారు. రాష్ట్రం మొత్తం 163 టౌన్షిప్ ల నిర్మాణాలు పూర్తి చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి (మిగతా 2లో )

## ఉల్లి రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి , ఎస్ వి మోహన్ రెడ్డి ధర్నా

### ఉల్లికి గిట్టుబాటు ధర లేక కర్నూల్ మార్కెట్ యార్డ్ నందు రోడ్ ఎక్కిన అన్నదాతలు





కర్నూలు, సెప్టెంబర్ 6 (శ్రీచక్ర): కర్నూల్ మార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతుల నుండి ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో ఉల్లి రైతులు ఆగ్రహించి ధర్నాకు దిగారు.. రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు భారీగా ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకొని వస్తే మార్కెట్లో ప్రస్తుతం ప్రకటించిన 1200 కు ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో రైతులు మొత్తం ఏం చేయాలో తోషని పరిస్థితిలో కొత్త బస్టాండ్ నడిరోడ్డుపై ధర్నాకు దిగారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం మార్కెట్కు వచ్చిన ప్రతి ఉల్లి రైతు నుండి ఉల్లి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ .1200 కనీసం వారి కోత కూలీలు ట్రాన్స్పోర్ట్ ఖర్చులకు కూడా సరిపోవని అన్నారు...రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు..రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మార్కెట్ వచ్చిన ప్రతి రైతు నుండి ఉల్లి మొత్తం కొనుగోలు చేయకపోతే మరి రోడ్డుపైనే కూర్చోవలసి వస్తుందని హెచ్చరించారు.మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ నవ్య రైతులు చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతుల తీసుకొచ్చిన ఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలు ముగించారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఉల్లి రైతుల చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతులు తీసుకువచ్చిన ఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలో ముగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## మనిషి 150 ఏళ్లు బతకొచ్చా...

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య అమరత్వం గురించి చర్చకు రావడం ఆసక్తిని రేపుతున్నది. అవయవ మార్పిడి ద్వారా ఎవరికైనా అమరత్వం సాధ్యమేనా? ఈ ఆసక్తికర చర్చ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగింది.బీజింగ్‌లో మిలిటరీ కవాతు సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న వేళ చర్చకు వచ్చిన అనూహ్యమైన అంశమిది.పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించారు.''మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నా యవ్వనవంతులు అవుతున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచొచ్చు""ఈ శతాబ్దంలో మనిషి 150 ఏళ్లవరకు జీవించడం కూడా సాధ్యం కావచ్చని అంచనా వేస్తున్నారు" అని కూడా ఆయన చెప్పారు.షాంఘై సదస్సు సందర్భంగా బీజింగ్‌లో నిర్వహించిన మిలిటరీ కవాతు సందర్భంగా భేటీ అయిన ఈ ఇద్దరు అవయవాల మార్పిడి అంశంపై హాట్ మైక్‌లో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించడం గమనార్హం.'ఇటీవలే మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నప్పటికీ యవ్వనవంతులుగానే కనిపిస్తున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరం చేసి అమరత్వం సాధించేందుకు అవయవాల మార్పిడి ఉపయోగపడుతుందేమో' అని పుతిన్ వివరించారు. అయితే ఈ విషయాలేవి బయటికి రాకుండా వారిద్దరు చిరునవ్వుతో ఏదో సరదా సంభాషణ జరుగుతున్నట్లుగా నటించారు.కానీ సామాజిక మాధ్యమం పుణ్యమా అని వీరి మాటలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం పుతిన్, జిన్‌పింగ్‌ల వయస్సు 72 ఏళ్లు. ఈ ఇద్దరు తమ దేశాలకు శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని తాపత్రయపడేవాళ్లే. తన అధికారం నిలబెట్టుకోవడం కోసం పుతిన్ 2036 వరకు, అంటే అతనికి 83 సంవత్సరాలు వచ్చే వరకు రష్యాకు అధ్యక్షుడిగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చేయడం గమనార్హం.మరోవైపు జిన్‌పింగ్ కూడా 2018లోనే చైనా అధ్యక్ష పదవికి కాలపరిమితి తొలగించి బతికున్నంత వరకు తానే అధ్యక్షుడిగా ఉండేలా వీలు కల్పించుకున్నారు. బతికినంత కాలం తామే అధ్యక్షులుగా కొనసాగాలని భావించిన వీళ్లు అమరత్వం గు రించి మాట్లాడుకోవడం పెద్ద విషయమే కాదు. మరి అవయవ మార్పిడి తో అమరత్వం సాధ్యమేనా అన్న విషయం ఆరా తీస్తే.. అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయి.ఎన్‌హెచ్‌ఎస్ బ్లడ్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రకారం.. గత 30 సంవత్సరాల్లో ఒక్క యూకేలోనే అవయవ మార్పిడి ద్వారా లక్ష మంది ప్రాణాలను రక్షించినట్టు తె లుస్తోంది.జర్నల్ ఆఫ్ మెడికల్ ఎకనామిక్స్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం మూత్రపిండాల సగటు ఆయుర్దాయం 15 నుంచి 20 సంవత్సరాలు, కాలేయం 20 సంవత్సరాలు, గుండె 15 సంవత్సరాలు, ఊపిరితిత్తులు 10 సంవత్సరాలు అని తేలింది.పుతిన్, జిన్ పింగ్‌లు కూడా బహుశా బహుళావయాల మార్పిడి గురించే మాట్లాడుకొని ఉంటారు. చివరగా ఇదే సైనిక కవాతు ప్రదర్శనలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అయితే పుతిన్ భేటీ అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ఆశ్చర్యపరిచాయి.కిమ్ వెళ్లిపోగానే.. వారు కూర్చున్న ప్రదేశం వద్దకు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని అదే పనిగా శుభ్రం చేస్తే, మరొకరు ఆయన వాడిన గ్లాస్‌ను జాగ్రత్తగా తీసుకెళ్లిపోయాడు.కిమ్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లే కుండా, ఆయన డీఎన్ఏ ఎవరికీ చిక్కకుండా ఇలా వ్యవహరించి ఉ ంటారు. ఇప్పుడు శరీరం తిరస్కరించని అవయవాలను సృష్టించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇందుకోసం జన్యుమార్పిడి చేసిన పందులను దాతలుగా వినియోగిస్తున్నారు.మానవ శరీరానికి సరిపోయే ట్రాన్స్‌ప్లాంటెడ్ అవయవాన్ని తయారుచేసేందుకు సీఆర్ఐఎస్‌పీఆర్ అని పిలిచే జన్యు ఎడిటింగ్ సాధనంతో పందిలోని కొన్ని జన్యువులను తొలగించి, మానవ జన్యువులను జోడించారు.ఇందుకోసం ప్రత్యేకమైన పందులను పెంచుతున్నారు. వాటి అవయవాల సైజు మనుషులకు సరిపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు.ఈ రంగం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నా, గుండె, కిడ్నీ ఆపరేషన్లు జరిగిపోయాయి. ఈ ఆపరేషన్ల కోసం అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్ రంగంలో మార్గదర్శకులుగా నిలిచిపోతారు. వారిద్దరూ మరణించినప్పటికీ ఒక జాతికి చెందిన కణాలు, కణజాలాలు, అవయవాలను మరో జాతిలోకి ప్రవేశపెట్టడానికి ఉపయోగపడే అడ్వాన్స్ జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సహాయకారులుగా నిలిచారు.మరోపక్క మానవ కణాలనుంచే కొత్త అవయవాలను సృష్టించే పద్ధతి కూడా పెరుగుతోంది. శరీరంలోని ఏ కణంలోనైనా, కణజాలంలోనైనా పెరిగే సామర్థ్యం స్టెమ్ సెల్స్‌కు ఉంది.డిసెంబర్ 2020 లో యూకే పరిశోధకులు (యుసిఎల్ ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్) మానవ రోగ నిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన థైమస్‌ను సృష్టించడంలో విజయం సాధించారు. మూలకణాలు, బయో ఇంజినీరింగ్ స్కాఫోల్డ్ సాయంతో దీన్ని రూపొందించారు. దీనిని ఎలుకలకు అమర్చినప్పుడు, ఇది బాగా పనిచేస్తున్నట్టు కనిపించింది.రోగి కణజాలం నుంచి మూలకణాలను ఉపయోగించి మానవ పేగులోని ఒక భాగాన్ని పెంచినట్లు లండన్‌లోని గ్రేట్ ఆర్మండ్ స్ట్రీట్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సాంకేతికత ఏదో ఒక రోజు పిల్లల పేగులలో సమస్యలను పరిష్కరించడానికి బాటలు పరుస్తుంది. కానీ ఈ పరిశోధన వ్యాధుల చికిత్స కోసమే కానీ, ప్రజల ఆయుర్దాయాన్ని 150 సంవత్సరాలకు పెంచడానికి కాదు.గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌తో భేటీ అయిన అనంతరం ఇలాంటి జాగ్రత్తలే తీసుకున్నారని సమాచారం.ఆయన మలాన్ని తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఒక సూట్‌కేసుతో బాడీగార్డులు రావడం గ మనార్హం. తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటపడ కుండా ఉండేందుకే ప్రపంచ నేతలు ఇలా జాగ్రత్తలు పాటిస్తున్నారేమో!

## కుడా నిధులు రూ.29.84 లక్షలతో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్





కర్నూలు, సెప్టెంబర్ 06 (శ్రీచక్ర): కుడా నిధులు రూ.29.84 లక్షలతో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి కుడా నిధులు రూ.29.84 లక్షల చెక్ ను మంత్రి చేతుల మీదుగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని ప్రోత్సహిస్తూ ఉంటారని తెలిపారు. వారి ఆశయాల మేరకు జిల్లాలో కర్నూలు నగరంలో ఏ ఐ టెక్నాలజీ తో కూడిన 100 సిసి టీవీ కెమెరాలను కూడా నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకే నగరంలో 150 సీసీటీవీ లను మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ అధునాతన సిసి టీవీ కెమెరాల ద్వారా నగరం లో నేరాల నియంత్రణకు వీలవుతుందని, క్రిమినల్స్ తప్పించుకోలేరని మంత్రి తెలిపారు.. సి సి టీవీ కెమెరాలకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసిన కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు నగరం శాంతి భద్రతలతో ప్రశాంతంగా ఉండేందుకు, నేరాల నియంత్రణకు తోడ్పడాలన్న లక్ష్యంతో కుడా నిధులు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ రహదారి భద్రత లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ కు వీలుగా నగరంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.. ఇదివరకే మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 150 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం కుడా నిధులతో మరో 100 అత్యాధునిక సాఫ్ట్వేర్ తో కూడిన కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కర్నూలు నగరంలో ఏడుకోట్లతో రోడ్ల నిర్మాణం, సుందరీకరణ పనులను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నగరంలో 250 కెమెరాల తో నియంత్రణకు వీలుగా పకడ్బందీ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఇన్విజిబుల్ పోలీస్ – విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగానే సాఫ్ట్వేర్ తో కూడిన 100 కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ కర్నూలు నగరంలో సర్వేలెన్సు, శాంతిభద్రతలు మరింత మెరుగుపడేందుకు వీలుగా కుడా నిధులతో 100 సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31కి అందుబాటులోకి రానున్నాయి

మొదటిపేజీ తరువాయి... ఆదేశాల మేరకు ఈ రోజు కర్నూలుకు రావడం జరిగిందని, ఇక్కడ ఉన్న కంప చెట్లు జంగిల్ క్లియరెన్స్ రేపటి సాయంకాలంలో గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి గాను 1కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఒకటిన్నర నెల లోపల త్రాగునీరు సౌకర్యం వచ్చేస్తుందని, మిగిలిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం 5 కోట్ల రూపాయలు టిడ్కో ఎం.డితో సోమవారం మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 2064 గృహాలు పూర్తి చేసి సంబంధించిన తాళం లబ్ధిదారులకు అందజేశారు మరియు 1054 గృహాలు ఈ మధ్యనే పూర్తి చేశారు వీటిని మున్సిపల్ కమిషనర్ కి స్వాధీనపరిచి స్థానిక ఎమ్మెల్యేల ద్వారా లబ్ధిదారులకు అందజేసే చర్యలు చేపడతారని, వచ్చే డిసెంబర్ నాటికి 3056 గృహాలను పూర్తి చేస్తారని మిగిలిన 3826 గృహాలు మార్చి 31 తారీఖు నాటికి పూర్తి చేస్తారని, రాష్ట్రంలోని 163 ప్రదేశాలలో మార్చి 31వ తారీకు నాటికి అన్ని గృహాలు పూర్తి చేసి ప్రజలకు ఇచ్చే దశకు చేరుకునేటట్లు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు ఈ గృహ సముదాయానికి ఒక పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయమన్నారు అది జిల్లా కలెక్టర్ ద్వారా ఏర్పాటవుతుందని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించమని కోరారు అది కూడా వస్తుందని, స్థానిక మంత్రి టి జి భరత్ కోరిక మేరకు ఇక్కడే పది ఎకరాల స్థలాన్ని ఎంఎస్ ఎం ఈ క్రింద పరిశ్రమల ఏర్పాటు చేయడానికి ఇస్తున్నామని దీనివలన ఈ కాలనీలో ఉండే వెయ్యి మంది కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఈ గృహ సముదాయాన్ని తిరిగి వాడుకలోకి మార్చి 31 వ తారీకు లోపల పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 163 కిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 వ తారీకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలియజేశారు. కర్నూలు పట్టణంలో ఆక్రమణలకు గురైన పార్కు స్థలాలను కమిషనర్ వారి ద్వారా ఎంక్వయిరీ చేయించి వాటిపై చర్యలు తీసుకుంటామని అలాగే జగన్నాథ గట్టుపై ఉన్న హౌసింగ్ కాలనీ ని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు చూస్తున్నారు త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుందని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు.ఈ మీడియా సమావేశంను ఉద్దేశించి పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్ మాట్లాడుతూ మంత్రి నారాయణని ఈ కాలనీకి చెందిన పది ఎకరాల స్థలాన్ని ఎం ఎస్ ఎం ఈ క్రింద పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఇవ్వవలసిందిగా కోరగా అందుకు సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని మంత్రి తెలియజేశారని దీనివలన ఈ కాలనీలో ఉండే వెయ్యి కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని మంత్రి టి.జి. భరత్ వివరించారు.ఈ గృహ సముదాయంలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ను రేపు సాయంకాలం కి పూర్తి చేసి వాటికి సంబంధించిన ఫోటోలు మంత్రి నారాయణ గారికి పంపాలని వారు ఆదేశించి ఉన్నారు. అలాగే సోమవారం కు 6 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల కు విడుదల చేయడం జరుగుతుంది .1 కోటి రూపాయలతో రెండు నెలల లోపల గృహాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించబడుతుంది దీనివలన సగం మంది ఈ గృహ సముదాయానికి వచ్చేస్తారని మరియు మిగిలిన 5 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు మొదలగు సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు అంచలంచలుగా చేపట్టడం జరుగుతుందని మార్చి 31 వ తారీకు లోపల అన్ని సమస్యలు తీర్చేసి ప్రజలకు అందుబాటులో ఉంచే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని రావడానికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని, "కూడా" లో ఆ విధంగా చేస్తున్నారని, ఆ విధంగా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ లకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడపాలి అందుకు కూటమి ప్రభుత్వం 20 సంవత్సరాలు అధికారంలో ఉండాలని అప్పుడే మనం కన్న కలలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో సాకారం అవుతాయని మంత్రి టిజి భరత్ మీడియాకు తెలియజేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ జగన్నాథ గట్టు వద్ద 10 వేల టిడ్కో గృహాలు గత టీడీపీ ప్రభుత్వం 2014-19 సమయంలో శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని, మరల మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇల్లు అందజేయాలనే ఉద్దేశంతో ఇక్కడున్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా మంత్రి వర్యులు వచ్చారన్నారు..ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉ ండడం వల్ల చాలామంది లబ్ధిదారులు రావడంలేదని తాగునీటి సమస్య పరిష్కరించేందుకుగాను మంత్రి వర్యులు 6 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి సంబంధించిన పనులను కూడా డిసెంబర్ 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా మంత్రి వర్యులు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. అదే విధంగా మార్చి 31 వ తేది నాటికి ఇళ్లను లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రవాణా, పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్ లాంటి సమస్యలను కూడా తీర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా ఇక్కడ ఉన్నటువంటి స్థలంలో ఏంఎస్ఎంఈ సైతం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు గాను మంత్రి వర్యులు 6 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు... అదే విధంగా మార్చి 31 వ తేది నాటికి టిడ్కో గృహాలను లబ్ధిదారులకి అందచేసేందుకు మంత్రివర్యులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కృషి చేస్తున్నారన్నారు. ఈ పర్యటనలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్, జిల్లా కలెక్టర్ పి రంజిత్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, టిడ్కో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన 'చెన్నై ఏంజిల్స్' ప్రతినిధుల బృందం



శ్రీసిటీ,సెప్టెంబర్ 06(శ్రీచక్ర):చెన్నై ఏంజిల్స్ సంస్థకు చెందిన 19 మంది సభ్యుల ప్రతినిధి బృందం శుక్రవారం రెండు రోజుల పర్యటనలో భాగంగా శ్రీసిటీని సందర్శించింది .కె.మహాలింగం నేతృత్వంలోని బృంద సభ్యులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి,శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు,వ్యాపార అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు.2009 లో ఏర్పాటైన చెన్నై ఏంజిల్స్ సంస్థ, స్టార్టప్‌లను ప్రోత్సహించడం,వాటి వృద్ధిని వేగవంతం చేయడంలో అపార వ్యాపార చతురత,అనుభవం, నెట్‌వర్క్ కలిగివుంది.ఈ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వీరి ఆలోచనలను పంచుకోవడం ద్వారా శ్రీసిటీ భవిష్యత్తు వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ ను మెరుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. పర్యటనలో భాగంగా, ప్రతినిధి బృందం ఇదే సమయంలో శ్రీసిటీ సందర్శనలో వున్న విఎస్ఎన్ఎల్ మాజీ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ టి.హెచ్.హనుమాన్ చౌదరితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టెలికాం రంగంలో అపార అనుభవం కలిగిన చౌదరి,ఆయన అనుభవాలను,పలు సాంకేతిక అంశాలను వారితో పంచుకున్నారు.సాంకేతిక పురోగతిని సాంస్కృతిక విలువలతో సమలేఖనం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, భారత్‌ను విశ్వగురువుగా మార్చాలనే తన దార్శనికతను కూడా ఆయన వివరించారు.అలాగే శ్రీసిటీ ఎండీ, ఇతర అధికారులతో సమావేశమైన చెన్నై ఏంజెల్స్ ప్రతినిధి బృందం, శ్రీసిటీ కార్యకలాపాలు, పెట్టుబడి సామర్థ్యం, వ్యాపార అవకాశాలపై లోతైన అవగాహన పొందారు.డైకిన్, ఇసుజు,కోల్గేట్,ఎప్సాక్, ఎవర్‌వోల్ట్/సిఈటీసి తదితర ప్రముఖ కంపెనీలను సందర్శించారు. రెండవ రోజు పర్యటనలో శనివారం శ్రీసిటీ పరిసరాలతో పాటు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్), నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రాలకు విహారయాత్ర చేశారు.

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పరిమళా దేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము



కర్నూలు, సెప్టెంబర్ 6(శ్రీచక్ర): విజయవాడలో జరిగిన గురుపంజోత్సవ మహోత్సవంలో నంద్యాల జిల్లా నందికోట్కూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు డా. బి. పరిమళా దేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అందచేశారు. ఈ సందర్భముగా నందికోట్కూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు డా. పరిమళా దేవికి అభినందనలు తెలిపారు.

## శ్రీ మఠంలో అనంత చతుర్దశి



మంత్రాలయం, సెప్టెంబర్ 6,(శ్రీచక్ర ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అనంత చతుర్దశి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం పీఠాధిపతి శ్రీ సుబుధేం ద్ర తీర్థులు ఆధ్వర్యంలో, అనంత చతుర్దశి సందర్భంగా స్వర్ణ మంటపంలో శ్రీ అనంత పద్మనాభుని ప్రతిమను ఉంచి విశేష పూజలుచేశారు. అనంతరం శ్రీ మూల రామ, దిగ్విజయ రామ, జయరామ, సంతాన గోపాలకృష్ణ, నరసింహ స్వామి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. అంతకు ముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం, పంచామృతాభిషేకం, ఫల పుష్పాలతో అభిషేకాలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు.

## కొక్కుపాడు పాఠశాలలో మిడ్డే మీల్స్ తనిఖీ



కోట సెప్టెంబర్ 6 (శ్రీ చక్ర): కోట మండలంలోని కొక్కుపాడు లో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శనివారం కొక్కుపాడు పాఠశాలలోని పలు రికార్డులను,రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పిల్లలకు మధ్యాహ్నం అందించే మిడ్డే మీల్స్ ను పరిశీలించారు.అదేవిధంగా పిల్లల యొక్క విద్యాసామర్థ్యంపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు ఉన్నారు.

## భూ సమస్యలను పరిష్కరిస్తాం...,<br>మాట్లాడుతున్న కటారి.జయ జయ రావు..,



కోట సెప్టెంబర్ 6 (శ్రీచక్ర):రీసర్వేలోభూసమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తాహసిల్దార్ కే.రావు అన్నారు.ఈ సందర్బంగా శనివారం కోట మండలంలోని అల్లంపాడు పంచాయతీలో రీ సర్వే పై గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తహసీల్దార్ కే.జే జే రావు మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిశీలించి త్వరలో పరిస్కారం చేస్తామని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జున రావు,గ్రామ రెవిన్యూ అధికారి పి.కృష్ణయ్య,స్థానిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వేలంపాట లో లడ్డును దక్కించుకున్న పి. అనీల్,పి.సునీల్, బి.బాబు, యు.గోపి, యు అనీల్,కస్తూరయ్య



కోట సెప్టెంబర్ 6 (శ్రీ చక్ర): చిట్టమూరు మండలంలోని గుణపాడు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు నందర్బంగా లడ్డును వేలంపాట వేయగా73వేల రూపాయలతో పి.అనీల్,పి.సునీల్,బి.బాబు,యు. గోపి,యు .అనీల్,కస్తూరయ్య లు దక్కించుకున్నారు. అదేవిధంగా బొడ్డులో రూపాయి బిళ్ళను15400ం ాపాయలు తోపాలెం.ఏడుకొండలు దక్కించుకున్నారు. దీనితో లడ్డును వేలంపాటలో దక్కించుకున్న యువకులను గ్రామస్థులు అభినందిం చారు. అనంతరం వినాయక బొమ్మను ఘనంగా తప్పెట్లు,తాళ మేలాలు, బాణాచంచాలతో ఊరేగింపు చేశారు.

## శ్రీశైల మహాక్షేత్రంలో నేడు చంద్రగ్రహణం కారణంగా ఆలయద్వారాలు మూసివేత

శ్రీశైలం సెప్టెంబర్ 6 శ్రీశైలం మహాక్షేత్రంలో చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబరు 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గం.1.00 నుండి 8వ తేదీ ఉదయం గం.5.00 వరకు ఆలయ ద్వారాలు మూసి వేయబడుతున్నాయి. చంద్రగ్రహణం 7వ తేదీ రాత్రి గం.9.56 ని.లకు ప్రారంభమై రాత్రి గం.1.26 కు ముగుస్తుంది. ఈ చంద్రగ్రహణం కారణంగా 7వ తేదీన శ్రీ స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామివారి అమ్మవార్ల కల్యాణోత్సవం పూర్తిగా విలుపుదల చేయబడ్డాయి. భక్తులందరికీ అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఇదే విధంగానే సాక్షిగణపతి, హాటకేశ్వరం- పాలధార పంచధార, శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసి వేయడం జరుగుతుంది. సెప్టెంబరు 8వ తేదీన ఉదయం గం.5.00లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ జరిపించిన తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు జరిపించబడతాయి. అనంతరం గం.7.30 నుండి శ్రీ స్వామిఅమ్మవార్లకు మహామంగళహారతులను జరిపించడం జరుగుతుంది. మహామంగళహారతుల సమయం నుండే అనగా ఉదయం గం.7.30ల నుండి మధ్యాహ్నం గం.2.15 వరకు భక్తులందరికీ శ్రీ స్వామి వారి అలంకార దర్శనం కల్పించబడుతుంది. సెప్టెంబరు 8వ తేదీ నాటికి ఆన్లైన్ నందు శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మరియు విరామదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం గం.2.15 నుండి సాయంకాలం గం.4.00 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. తిరిగి సాయంకాలం గం.5.30 నుండి గం.9.00 వరకు అలంకార దర్శనాలు. కొనసాగించబడతాయి. ఆన్లైన్ ద్వారా శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మరియు విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు రాత్రి గం.9.00 నుంచి స్పర్శదర్శనాలు కల్పించబడుతాయి.

## కూటమి ప్రభుత్వంతోనే అన్నదాతలకు మేలు:కార్మిక శాఖ మంత్రి సుభాష్





కాజులూరు, సెప్టెంబర్ 6( శ్రీచక్ర)ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఎసిఎస్ )ల ద్వారా అన్నదాతలకు మేలు జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కోలంక సహకార పరపతి సంఘంకు నియమితులైన నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా బొండా వెంకట నరసింహ నాయుడు, సభ్యులుగా గుబ్బల కృష్ణమూర్తి, మేడిశెట్టి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పిఎసిఎస్‌ల పనితీరు రైతులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి సహకార సంఘాలు దోహదపడతాయన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం మేర హామీలను నెరవేర్చామని ,పి ఎ సి ఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగానూతన కార్యవర్గాన్ని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మండల జనసేన అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ,జనసేనయువనేతడాక్టర్‌దేగలనాగేంద్ర,సొసైటి అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ,యాళ్ళ వెంకటరమణ, డిసీలులకానికృష్ణచైతన్య,నీటి సంఘం అధ్యక్షులు తాడి మాచారెడ్డి,సలాది పుష్పావతి, యాళ్ళ కృష్ణారావు,కొప్పిశెట్టి తాతాలు,పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## క్రమశిక్షణ ఉల్లంఘన పై ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్, ఒక హోంగార్డు ను సస్పెండ్ చేసిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ ఒక హోంగార్డును క్రమశిక్షణ ఉల్లంఘనలపై సస్పెండ్ చేస్తున్నట్లు కర్నూలుజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో పి.సి 3725 జె. శ్రీ రామ్ ప్రసాద్- పోలీసు కానిస్టేబుల్- కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్. పి.సి. 3971 రాజేష్ కర్నూలు తాలుకా యుపిఎస్. హెచ్ జి 235 నబీషా -కర్నూలు ట్రాఫిక్ పియస్ . జరిగిన విషయం కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో నమోదైనటువంటి రాబరి కేసు క్రైమ్ నెంబర్ 292/2025 లో ముద్దాయిలు అయినటువంటి నాగేంద్ర , రమేష్ , మాలిక్ భాషాలను రిమాండ్‌కు తరలించడం జరిగింది. అదేవిధంగా ఈ కేసులో పై ముద్దాయిలు నేరం చేసిన విషయం తెలిసి కూడా పై అధికారులకు తెలుపకుండా నిర్లక్ష్యం వహించినందుకు గాను, పై ముగ్గురు పోలీస్ సిబ్బంది పై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వారిని విధుల నుండి జిల్లా ఎస్పీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.శాఖ పరమైన విచారణకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.

## ఆరోగ్య భీమ పథకంని ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాలకు హెచ్ఆర్ పాలసీ, శాలరీ పెంపుదల, క్యాడర్ ఇవ్వాలి



వినుకొండ సెప్టెంబర్ 6 కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్య భీమాని నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగినది ఇది పేదలకు మేలు చేసే పథకం దీని విషయంలో రాష్ట్రంలో ప్రజలంద క్యాబినెట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర యూనియన్ కూడా స్వాగతిస్తున్నాము. పేదలకు ఆయుష్మాన్ భారత్ ఎన్టీఆర్ వైద్య సేవ కలిపి ఇన్సూరెన్స్ మోడ్లో రెండు లక్షల 50 వేల వరకు ఇన్సూరెన్స్ కంపెనీ 2 లక్షల 50 వేలు నుండి 25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ పరిధిలో ఉంటుంది ఆరోగ్య భీమా విధానాన్ని అమలు పరచాలని అదేవిధంగా హైబ్రిడ్ మోడ్లో 25 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రతి కుటుంబానికి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది , వ్యాధుల సంఖ్య 3257 దించే విధంగా నిర్ణయం తీసుకోవడం క్లైములు కూడా త్వరగా అయ్యే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం పేదలకు చాలా నాణ్యమైన వైద్యం అందుతుంది ప్రభుత్వం పట్ల రోగులకు మంచి అభిప్రాయం ఏర్పడుతుందిఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్వాగతించారు వారు మాట్లాడుతూ ముందుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న2100 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం మరియు, ఉద్యోగ భద్రత, క్యాడరు, కల్పించాలని పథకం ప్రవేశపెట్టి ముందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులతో ముందుకు చర్చించి మా యొక్క సాధక బాధలను గ్రహించి మాకు ఉద్యోగ భద్రత శాలరీ పెంపు ఆరోగ్య బీమా విధానంలో వెళుతున్న సందర్భంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే పథకంలో పనిచేస్తున్న అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్రంలోని వైద్యమిత్రాలను ట్రస్టు పరిధిలో ఉంచి ఆప్కా ఆప్కాస్ పరిధిలో కొనసాగించాలని ఏజెన్సీకి అప్పగించవద్దని మా సర్వీసును పరిగణలో తీసుకొని కాంట్రాక్టు విధానం విధానంలోకి మార్చి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ,ఆంధ్రప్రదేశ్ ,వైద్య మిత్ర కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బజ్జి జనరల్ యూనియన్ పలనాడు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు యూనియన్ నాయకులు హనుమంతరావు హరిబాబు నాయక్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## నిర్వాసితుల భూముల్లో భూ వివాదం



జీలుగుమిల్లి సెప్టెంబర్ 6 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పోలవరం నిర్వాసితులు టేకూరు. కొరుటూరు. గాజులగుంది గ్రామ నిర్వాసితులకు అంకంపాలెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 17 ఎకరాల 50 సెంట్లు పామాయిలు భూమిని ఈ మూడు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది . ఈ భూములపై స్థానిక గిరిజనులు గత 20 సంవత్సరాలుగా అనుభవిస్తున్నామని ఈ భూమిని నిర్వాసితులకు కేటాయించడం అన్యాయమని ఆరోపిస్తూ పంటకు వచ్చిన పామాయిల్ గెలలను స్థానిక గిరిజనులు తరలిస్తుండగా నిర్వాసితులు అడ్డుకొని ప్రభుత్వం మాకు కేటాయించిన భూమిలో మీరు దౌర్జనంగా పంటను తరలించడం సబబు కాదని నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసు సిబ్బంది స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తమయి ఇరువర్గాలను శాంతింప చేసి తదుపరి ఉత్తర్వులు ప్రభుత్వ నుండి వచ్చిన వెంటనే ఈ భూమిని ఎవరికి స్వాధీనం పరచాలో తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు .ఎస్సై క్రాంతి కుమార్. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రి చేసిన అప్పులను భరించలేక కొడుకు ఆత్మహత్య



మంత్రాలయం , సెప్టెంబర్ 6 (శ్రీచక్ర) : తండ్రి చేసిన అప్పులను భరించలేక కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం మాధవరం ఎస్ఐ విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మాలపల్లి గ్రామానికి చెందిన బోయ ఈశ్వర్ సుజాతలకుమారుడు ఉపేంద్ర (21) తండ్రి తన పెళ్లికి, పొలం పనులకు అప్పు చేశాడు. తండ్రి చేసిన అప్పులు బాధనుభరించలేక తాగుడుకు బానిస అయ్యాడు. నిత్యంమధ్య మత్తులోఉంటూ పొలం పనులకు వెళ్లేవాడు కాదు. దీంతో అప్పులబాధలు ఎక్కువై ఈనెల1వతేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శరీరం కాలిపోయింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆదోని వైద్యశాలకుతరలించారు.మెరుగైనచికిత్సకోసంఉస్మానియా వైద్యశా లకుతరలించారు.అక్కడ కోలుకోలేక శుక్రవారం మృతిచెందాడు. మృతదే హాన్ని సొంతగ్రామమైన మాలపల్లికి తీసుకువచ్చి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు .మృతుడికిభార్యఉన్నారు.మృతుడి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని , దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పల్లె కు పోదాం...



మంత్రాలయం , సెప్టెంబర్ 6, (శ్రీచక్ర) : మంత్రాలయం మండంలోని మంత్రాలయం , నారాయణ పురం , వగరూర్ గ్రామాల్లో పల్లెక పోదాం కార్యక్రమంలో భాగంగా శనివారం మంత్రాలయం గ్రామాన్ని నియోజకవర్గ స్పెషల్ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాధ , స్థానిక ఎంపిడిఓ నూర్జుహాన్ తో కలిసి హాస్టల్ , పాఠశాల అంగన్వాడీ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెళ్ళి సందర్శించారు. అలాగే నారాయణపురం గ్రామంలో జిల్లా రవాణా కమీషనర్ , కర్నూలు ప్రత్యేక అధికారి , మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి బృందం, వగరూర్ గ్రామంలో ఆదోని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మనామ రెడ్డి ,ఈఓపిఆర్ ఆర్ డి బృందాలు గ్రామాల్లో ఉన్న పాఠశాల , హాస్టల్ , అంగన్వాడీ కేంద్రాలు , గృహ లేఆవుట్లు ,డ్రెయిన్లు బుష్ క్లీయరెన్స్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , సచివాలయం కేంద్రాలను సందర్శించి సమస్యలను అడిగి అడిగి తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తక్షణమే త్రాగునీటి సమస్యకు పరిష్కారం<br>నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు<br>తెలిపిన ఎన్సీఆర్ నగర్ కాలనీవాసులు

కోట సెప్టెంబర్ 6 (శ్రీ చక్ర): : కోట ఎన్సీఆర్ నగర్ లోని పంచాయతీ పైపులైను కొన్ని కారణాల వల్ల పగిలిపోయి నీరు మొత్తం రోడ్లమీదకి ప్రవహిస్తుంది దాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తక్షణమే ఆయన స్పందించి ఉప సర్పంచ్ గాది భాస్కర్ ని సంఘటనా స్థలానికి పంపించి వెంటనే మరమ్మత్తులు చేయించడం జరిగింది.ప్రస్తుతం నీటి సమస్య లేకుండా ఎన్ సి ఆర్ నగర్ కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేశారు.ఎన్సీఆర్ నగర్ నివాశిస్థుల సమస్యలు వెంటనే స్పందించిన నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మోడీతో లోకేశ్ భేటీలు..కథ అదేనా

విజయవాడ, సెప్టెంబర్ 6,ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబు తో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులకు కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్. గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభ




అనంతపురం, సెప్టెంబర్ 6, ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ ఓటు బ్యాంక్ పై ఫోకస్ పెట్టారా? వైసీపీకి బలమైన ప్రాంతంలో చెక్ చెప్పాలని భావిస్తున్నారా? అందులో కొంత సక్సెస్ అయ్యారా? అదే ఊపును కొనసాగించాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈనెల 10న అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. తద్వారా రాయలసీమ జిల్లాలకు బలమైన సంకేతాలు పంపించనున్నారు. గతంలో రాయలసీమ అంటే తెలుగుదేశం పార్టీకి మైనస్ అని చెప్పుకునేవారు. కానీ గడిచిన ఎన్నికల తర్వాత పూర్తి సీన్ మారింది. ఇదే స్ఫూర్తిని 2029 ఎన్నికల వరకు చాటాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా నిర్ణయించుకున్నట్లు సమాచారం.2019 ఎన్నికల్లో రాయలసీమలోతెలుగుదేశం పార్టీ గెలిచింది కేవలం మూడు స్థానాల్లో మాత్రమే. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. అటు తరువాత ప్రతి ఎన్నికలోను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తూ వచ్చింది. అయితే 2019 నుంచి 2024 మధ్య రాయలసీమ ప్రజల్లో ఒక రకమైన అభిప్రాయం ఏర్పడింది. దాని ప్రభావం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. స్వల్ప సంఖ్యలో మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఓ ఆరు చోట్ల మాత్రమే రాయలసీమలో ఆ పార్టీ ప్రభావం చూపింది. టిడిపి కూటమి దాదాపు రాయలసీమలో స్వీప్ చేసింది. అప్పటినుంచి చంద్రబాబుతో పాటు నారా లోకేష్ స్పెషల్గా దృష్టిపెట్టారు రాయలసీమపై. ఒకవైపు రాజకీయంగా.. ఇంకోవైపు అభివృద్ధి పరంగా రాయలసీమపై ఫుల్ ఫోకస్ చేశారు తండ్రీ కొడుకులు. దాని సత్ఫలితాలు వస్తుండడంతో ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం ప్రారంభించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కడప నడిబొడ్డులో మహానాడు నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. ఒక విధంగా చెప్పాలంటే పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపునకు అదే నాంది అయింది. వైసిపి ఆరోపిస్తున్నట్టు అధికార పార్టీ దుర్వినియోగం చేసినా.. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాకపోవడం గమనార్హం. ఇదే పట్టు కొనసాగించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అందుకే కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామలం చేయాలనుకున్నారు. ఇంకోవైపు పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కూడా భావిస్తున్నారు. పనిలో పనిగా ఈ నెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించాలని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ సభను ఉభయగోదావరి జిల్లాలో ఏర్పాటు చేయాలని భావించారు. కానీ రాయలసీమలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలంటే అక్కడే నిర్వహించడం కరెక్ట్ అని ఒక నిర్ణయానికి వచ్చారు.

# బి ఎస్ పి రాజకీయ శిక్షణ తరగతులు

నరసరావుపేట, పల్నాడు జిల్లా పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ క్యాడర్ క్యాంపు పల్నాడు జిల్లా అధ్యక్షులు బుదాల బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా, బి ఎస్ పి స్టేట్ సెంట్రల్ కో ఆర్డినేటర్ లక్కెపోగు వందనకుమార్ పాల్గొని రాజకీయ శిక్షణా తరగుతులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యా వంతులు పాల్గొన్నారు.

# జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక...

కడప, సెప్టెంబర్ 6, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు. అంటే కనీసం పందొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో పదకొండు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వైసీపీ నుంచి గెలవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటిమి పార్టీ లు చెబుతుంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా దక్కితేనే ప్రజాసమస్యలపై చర్చించడానికి అవసరమైన సమయం దక్కుతుందని వైసీపీ వాదిస్తుంది. తమ గొంతు వినిపించని సభలో తాము ఎందుకు రావాలంటూ వైసీపీ ప్రశ్నిస్తుంది. అయితే ఈసారి ఖచ్చితంగా జగన్ తో పాటు ఎమ్మెల్యేలందరూ హాజరు కావాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశముంది. టీడీపీలో హాట్ టాపిక్ అరవై రోజులు వరసగా... ఒక సభ్యుడు వరసగా అరవై సమావేశ దినాలు గైర్హాజరయితే ఆ సభ్యుడు తన ఎమ్మెల్యే పదవి కోల్పోయే అవకాశముంది. ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ అధికారం రాజ్యాంగంలో శాసనసభకు ఉంది. అయితే జగన్ మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుంది. లేకపోతే పులివెందులకు ఉప ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ శాసనసభ సమావేశాలకు హాజరవుతారా? లేక ఉప ఎన్నికల్లో తేల్చుకుందామని జగన్ గైర్హాజరవుతారా? అన్నది చూడాల్సి ఉంది. జగన్ పంతానికి పోతే పదవికే ప్రమాదం సంభవిస్తుంది. రాజీ పడితే సభలో ఏం జరుగుతుందన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనసభకు హాజరైతే మాత్రం సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశముంది.

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్...

తిరుపతి, సెప్టెంబర్ 6, లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్స్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కొంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాలో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కవగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమిా జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , అన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాదరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# పదే పదే చెబుతున్నా..మార్పు ఎక్కడ...

విజయవాడ, సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వంపై వచ్చే విమర్శలకునేతలు స్పందించడం లేదు. నిజంగా టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, అధికార పార్టీ ప్రతినిధులు యాక్టివ్ గా లేకపోవడానికి కారణాలేంటి? అన్నదానిపై పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏడాది కాలమే అయింది. అయినా సరే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చాలా వరకూ చంద్రబాబు గ్రౌండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నారు. లబ్దిదారుల ఇళ్లకు వెళు తున్నారు. అదే సమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కూడా చంద్రబాబు సమావేశమవుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పాటు, అనేక అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను పదే పదే ప్రస్తావిస్తున్నప్పటికీ నేతలకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. కేవలం ఒకరిద్దరు మంత్రులు, కొందరు నాయకులు మాత్రమే వైసీపీ విమర్శలకు రియాక్ట్ అవుతున్నారు.

# తగ్గేదెలే అంటున్న కడప రెడ్డమ్మ..

కడప, సెప్టెంబర్ 6,మూడు దశాబ్దాల తర్వాత తొలిసారి కడప గడ్డ మీద టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గంలో పాగా వేయగలిగినా? ప్రస్తుతం కడప సెగ్మెంట్‌లో పార్టీ పరిస్థితి అయోమయంగా మారిందట. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి సైకిల్ గుర్తు మీద విజయం సాధించారు రెడ్డప్పగారి మాధవి. నాడు ఆమె గెలుపు కోసం కృషి.. నానా తంటాలు పడ్డ డివిజన్ ఇన్చార్జ్‌ల్లో ఎక్కువ మంది ఇప్పుడు ఎమ్మెల్యేకు శత్రువులుగా మారినట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కష్టించి పని చేసిన తమను కాదని, మాధవి కొత్త వ్యక్తులకు ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారంటూ మండిపడుతున్నారట డివిజన్ నాయకులు. ఎన్నికలకు ముందు కడప నగర అధ్యక్షుడితో పాటు పలు డివిజన్స్‌కు ఇన్చార్జ్‌లను నియమించింది టీడీపీ. కానీ? మాధవి ఎమ్మెల్యే అయ్యాక మొత్తం మేటర్ మారిపోయిందట. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా తనకు అనుకూలమైన వారిని మాత్రమే ఇన్చార్జ్ పోస్టుల్లో నియమించినట్టు చెప్పుకుంటున్నారు. అదే ఇప్పుడు కేడర్‌లో అయోమయానికి ప్రధాన కారణమైందట. మూడు దశాబ్దాల తర్వాత ఇక్కడ పార్టీ జెండా ఎగరేసినా? తమకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదని ద్వితీయ శ్రేణి నాయకులు ఆవేదన ఉన్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న తమను కాదని కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆగ్రహంగా ఉన్నారట. నిన్న మొన్నటి వరకు కుర్చీ గోలతో వివాదాల్లోకి ఎక్కిన కడప ఎమ్మెల్యే? ఇప్పుడు మరో విషయంలో నేను మోనార్క్‌ని అంటున్నట్టు సమాచారం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో?తాను చెప్పిన వ్యక్తులే కడప కార్పొరేటర్లుగా పోటీ చేస్తారని ఆమె బహిరంగంగా అంటున్నారట. ఆ స్టేట్‌మెంట్స్ కారణంగా?టీడీపీలో వర్గ విభేదాలు పెరుగుతున్నాయంటున్నారు. అంతా ఆమె ఇష్టమేనా? పార్టీకంటూ ఒక నిర్ణయం ఉంటుంది కదా.. అంటూ స్థానిక తెలుగుదేశం నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమను కాదని కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై సీనియర్ నేతలు కూడా పెదవి విరుస్తున్నారు. కడప కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికల నిర్వహణ కోసం ఇక ఎప్పుడైనా? నోటిఫికేషన్ రావచ్చనుకుంటున్న టైంలో? ఎమ్మెల్యే వైఖరి చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే మాధవితో పాటు ఆమె భర్త, పార్టీ జిల్లా అధ్యక్షుడు వాసు నగరంలోని పలు డివిజన్స్‌లో పర్యటన చేస్తూ అప్పుడే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశారట. వాస్తవానికి మున్సిపల్ పాలక మండలికి ఇంకా ఏడు నెలల గడువుంది.

# ఓటింగ్ ద్వారా ఐకాన్ ఎంపిక...

విజయవాడ, సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిని విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఓ ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమరావతికి ప్రత్యేక గుర్తింపు కలిగించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే నాలుగు ప్రత్యేక డిజైన్లు ఎంపిక చేసి, వాటిలో ఒకదానిని ఎంపిక చేసేందుకు ప్రజల ఓటింగ్‌కు అవకాశం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ కేబుల్ బ్రిడ్జి డిజైన్లు ఆధునిక ఇంజినీరింగ్ శైలితో పాటు కూచిపూడి కళను మిళితం చేసింది. ఎంపిక చేసిన నాలుగు నమూనాల్లో 3 కూచిపూడి నృత్య శైలిని ప్రతిబింబిస్తే, ఒక డిజైన్ అమరావతిని సూచించేలా ఆంగ్ల అక్షరం 'o' ఆకారంలో ఉంది. ఇవన్నీ అమరావతికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికే రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి డిజైన్‌ను డిసైడ్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం ఏపీ ప్రజలకే కల్పించిందిఆప్షన్ 1 కూచిపూడి నృత్యంలో, హస్త ముద్రలా ఉండే, రేడియేటింగ్ కేబుల్ బ్రిడ్జి. ఇంజనీరింగ్ ను, కళను కలగలిపి నిర్మించే బలమైన ఐకానిక్ వంతెన (కూచిపూడి హస్త ముద్రను ఎంపిక చేయండి)ఆప్షన్ 2 ఎరుపు, తెలుపు రంగుల్లో జంట పైలాన్లుతో మన సంస్కృతికి, అదృష్టానికి చిహ్నంగా. స్వస్తిక హస్త భంగిమలో ఉండే, కూచిపూడి డాన్స్ బ్రిడ్జి (కూచిపూడి స్వస్తిక హస్త భంగిమను ఎంపిక చేయండి)ఆప్షన్అమరావతి లోగో o ఆకారంలో, అభయ ముద్రలో శాంతికి చిహ్నంగా ఉండే ఐకానిక్ వంతెన (అమరావతి లోగో o ఆకారంలో, అభయ ముద్రను ఎంపిక చేయండి)ఆప్షన్ 4 కూచిపూడి నృత్యంలోని కపోత ముద్రలో, చేతులు ఎత్తి అభివాదం చేస్తున్నట్లుండే ఐకానిక్ వంతెన (కూచిపూడి కపోత ముద్రను ఎంపిక చేయండి)

# స్పోర్ట్స్ న్యూస్

## క్రికెటర్ ఉన్ముక్త్ చంద్ జీవితంపై డాక్యుమెంటరీ.. ట్రైలర్ రిలీజ్!



టీమిండియా అండర్-19 క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, 2012లో ప్రపంచ కప్‌ను సాధించి పెట్టిన డాషింగ్ క్రికెటర్ ఉన్ముక్త్ చంద్ జీవిత కథపై డాక్యుమెంటరీ తెరకెక్కుతుంది. అతని జీవిత ప్రయాణం ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ చిత్రం 'అన్‌బ్రోకెన్: ది ఉన్ముక్త్ చంద్ స్టోరీ'(). రాఘవ్ ఖన్నా దర్శకత్వం వహించిన ఈ డాక్యువెంటరీని రివర్‌ల్యాండ్ ఎంటర్‌టైన్‌వెంట్, తుడివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మించాయి. దీప్తి అగర్వాల్, జైశ్రీ ఖన్నా, తుషార్ ఉప్‌శంకర్, మరియు రాఘువ్ ఖన్నా నిర్మాతలుగా వ్యవహరించగా, ప్రియాంక చౌదరి సహ నిర్మాతగా ఉన్నారు. ఈ డాక్యుమెంటరీ ఖుఖీ ఎబొూచీ పిక్చర్స్ ద్వారా సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను పంచుకున్నారు మేకర్స్. 2012లో ఆస్ట్రేలియాలో జరిగిన ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఉన్ముక్త్ చంద్ ఫైనల్లో ఆతిథ్య జట్టుపై అద్భుతమైన సెంచరీ (111 నాటౌట్) చేసి జట్టుకు కప్ అందించాడు. ఈ విజయంతో అతను క్రికెట్ ప్రపంచంలో ఒక సంచలనంగా మారాడు. అనంతరం ఉన్ముక్త్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ, ఉత్తరాఖండ్ జట్ల తరఫున ఆడాడు. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ వంటి టోర్నమెంట్లలో పాల్గొన్నాడు. ఇక దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, సీనియర్ భారత జట్టులో స్థానం దక్కించుకోలేకపోయాడు. దీంతో, 2021లో భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి, అమెరికాకు వెళ్లాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికాలో మేజర్ లీగ్ క్రికెట్ (ఓఎల)లో లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్ వంటి జట్టు తరఫున ఆడుతున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, మరియు ముంబై ఇండియన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.

## డగౌట్ సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ కెప్టెన్ అతనే: రికీ పాంటింగ్

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం, పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డగౌట్ నుంచి సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ సారథి ధోనీనే అని తెలిపాడు. ప్రస్తుతం క్రికెట్ కూడా ఫుట్‌బాల్ మాదిరిగా మారిందని, కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిలబడి ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారని పాంటింగ్ పేర్కొన్నాడు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రికీ పాంటింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'క్రికెట్ కూడా ఇప్పుడు ఫుట్‌బాల్ ఆటలా మారింది. కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిల్చొని ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఇలా డగౌట్ నుంచి సలహాలు తీసుకోని కెప్టెన్లు చాలా అరుదు. బహుషా.. ఐపీఎల్‌లో ఇలా డగౌట్ నుంచి సలహాలు తీసుకొని ఏకైక కెప్టెన్ ధోనీనే.ధోనీ తన నిర్ణయాలపై పూర్తి నమ్మకంతో ఉంటాడు. మ్యాచ్ సమయంలో డగౌట్ నుంచి వచ్చే సలహాలపై ఏ మాత్రం ఆధారపడడు. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ మైదానంలో సారథులకు సలహాలు ఇవ్వడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కానీ ధోనీ మాత్రం ఎవరీ సలహాలు తీసుకోడు. ఇదే అతన్ని ప్రత్యేకమైన సారథిగా నిలబెట్టింది. ఐపీఎల్‌లో అత్యంత నిలకడగా రాణించే జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఇందుకు ధోనీ నాయకత్వమే కారణం.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు.



ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లో తమ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చామని కూడా రికీ పాంటింగ్ గుర్తు చేసుకున్నాడు. 'మా తొలి ఐపీఎల్ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చాం. గేమ్‌లో చేయాల్సిన విషయాలపై అయ్యర్ తరుచూ ప్రశ్నలు అడిగాడు. టైమ్ ఔట్ సమయంలో కెప్టెన్లు, సీనియర్ ఆటగాళ్లతో మాట్లాడేందుకు కోచ్‌లకు అవకాశం ఉంటుంది.'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకోవడంతో ధోనీనే మళ్లీ జట్టును నడిపించాడు. కానీ సీఎస్‌కే ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. 14 మ్యాచ్‌ల్లో 4 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ధోనీ 13 ఇన్నింగ్స్‌ల్లో 135.17 స్ట్రైక్ రేట్‌తో 196 పరుగులే చేశాడు.

## ధోనీ దెబ్బకు మైదానం మూగబోయింది: శ్రేయాస్ గోపాల్

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీ మైదానంలోకి అడుగుపెడితే అభిమానులు చేసి గోల, అల్లరి మాములుగా ఉండదు. దేశవ్యాప్తంగా ఎక్కడైనా..ధోనీ వస్తున్నాడంటే అతని నామస్మరణతో స్టేడియాలు దద్దరిల్లుతాయి. అలాంటి ధోనీ ఒకసారి మైదానంలోకి వస్తే మైదానం మొత్తం మూగబోయింది. ఒక్కరు కూడా నోరు తెరవలేకపోయారు. ఆ ఘటన గురించి చెన్నై సూపర్ కింగ్స్ వెటరన్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్ తాజాగా గుర్తు చేసుకున్నాడు. ధోనీ కెరీర్‌లోనే ఓ మాయని మచ్చగా నిలిచిపోయిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పంచుకున్నాడు.ఐపీఎల్ 2019 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నో బాల్ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మహేంద్ర సింగ్ ధోనీ మైదానంలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.ఆ ఘటన జరిగిన సమయంలో శ్రేయాస్ గోపాల్.. రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అప్పుడు మైదానంలో ఏం జరిగిందో తాజాగా అతను వెల్లడించాడు.'జైపూర్ వేదికగా జరిగిన నాటి మ్యాచ్‌లో సీఎస్‌కే గెలవడానికి ఆఖరి ఓవర్‌లో 18 పరుగులు అవసరమయ్యాయి. బెన్ స్టోక్స్ వేసిన ఆ ఓవర్ నాలుగో బంతి.. మిచెల్ సాంట్నర్ నడుము కంటే ఎత్తులో వచ్చింది. ఫీల్డ్ అంపైర్ ముందు నోబాల్‌గా సిగ్నల్ ఇచ్చాడు. అయితే లెగ్ అంపైర్ కాదని చెప్పడంతో నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ధోనీ.. తన స్వభావానికి విరుద్ధంగా మైదానంలోకి దూసుకొచ్చి అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. దాంతో ఆటకు కాసేపు అంతరాయం కలిగింది.ఆ సమయంలో నేను ఫైన్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నాను. ధోనీ నన్ను దాటుకొనే వెళ్లాడు. ఏదో పెద్ద విషయం జరగబోతుందని నాకు అనిపించింది. ప్రపంచంలోనే చాలా ప్రశాంతంగా, కూల్‌గా ఉండే క్రికెటర్‌గా గుర్తింపుపొందిన ధోనీ అలా మైదానంలోకి వచ్చాడంటేనే.. ఏదో ఒకటి అతన్ని నిజంగా ఇబ్బంది పెట్టి ఉండాలి లేదా ఏదో తప్పిదం జరగాలి.ఆ సమయంలో మైదానం మొత్తం మూగబోయింది. ఎవరూ మాట్లాడలేదు. ధోనీ మైదానంలోకి వస్తుండగా మైదానంలో నిశ్శబ్దం అలుముకోవడం ఆ ఒక్కసారి మాత్రమే చూశాను.'అని సీఎస్‌కే యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రేయాస్ గోపాల్ చెప్పుకొచ్చాడు. మైదానంలోకి ఇలా వెళ్లడం తన తప్పేనని ధోనీ ఓ ఇంటర్వ్యూలో అంగీకరించాడు. నాటి ఘటనలో ధోనీ మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించారు.



## సెప్టెంబర్ 28 బీసీసీఐ ఎన్నికలు.. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల..!



భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికల తేదీ వచ్చేసింది. సెప్టెంబర్‌లోనే కొత్త కార్యవర్గంను ఎన్నుకోనున్నారు. ఈ ఏడాది జరగబోయే వార్షిక సమావేశం రోజైన సెప్టెంబర్ 28న ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. ముంబైలో ఉన్న బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మీటింగ్‌లో ఎన్నికల ప్రక్రియ గురించి చర్చించనున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఇటీవలే బీసీసీఐ అధ్యక్షుడి స్థానం నుంచి రోజర్ బిన్నీ వైదొలగాడు. వయసు 70 ఏళ్లు దాటడంతో అతడు బాధ్యతల నుంచి తప్పుకోగా.. కార్యదర్శిగా ఉన్న రాజీవ్ శుక్లా మధ్యంతర అధ్యక్షుడిగా వ్యవహరించనున్నాడు. అయితే.. ప్రస్తుతం బోర్డులోని సభ్యుల పదవీకాలం కూడా ముగియనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 18న ఎన్నికలు జరపాలని బీసీసీఐ తీర్మానించింది. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శితో పాటు కోశాధికారి ఎంపిక కోసం ఎన్నికలు జరుగనున్నాయి.ఈ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్.. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ కోసం గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడంపై కూడా ఈ సమావేశంలో చర్చకు రానుందని సమాచారం. అపెక్స్ కౌన్సిల్‌లో బీసీసీఐ సాధారణ కార్యవర్గంలోని సభ్యుడు ఒకరు.. భారత క్రికెట్ అసోసియేషన్ నుంచి ఇద్దరు సభ్యులుగా ఉంటారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

## ఆసియాకప్‌కు మొండిచెయ్యి.. కానీ, ఆ సిరీస్‌లో కెప్టెన్సీ.



ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టులో శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. పలు సిరీస్‌లలో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ.. శ్రేయస్‌కి సెలెక్టర్లు మొండిచెయ్యి చూపించారు. అయితే ఇప్పుడు శ్రేయస్‌కు ఓ బంపరాఫర్ దొరికే అవకాశం ఉంది. అతని సారథ్య బాధ్యతలు ఇస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అది సీనియర్ జట్టుకు కాదు. త్వరలో ఇండియా ఎ జట్టు, ఆస్ట్రేలియా ఎతో రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌లో ఆసీస్‌తో తలపడే ఇండియా ఎ జట్టుకు శ్రేయస్‌కు కెప్టెన్సీ అప్పగిస్తారని టాక్.అయితే ఈ సిరీస్ కోసం శ్రేయస్‌తో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, అభిమన్య ఈశ్వరన్, సాయి సుదర్శన్, రుతురాజ్ గైక్వాడ్, రజత్ పాటిదార్, కరుణ్ నాయర్, ఎన్ జగదీసన్ తదితర ఆటగాళ్లు ఎంపిక అయ్యే అవకాశం ఉంది. అయితే ఆసియా కప్‌కు ఎంపిక కాకపోవడంతో శ్రేయస్ దేశవాళీ క్రికెట్‌పై దృష్టిసారించాడు. ప్రస్తుతం అతడు దులీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 25 పరుగులు చేశాడు. ఇదే మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 184 పరుగులతో చెలరేగిపోగా.. యశస్వీ జైస్వాల్ మాత్రం 4 పరుగులు మాత్రమే చేశాడు. మరి నితీశ్‌కు ఇండియా ఎ కెప్టెన్సీ ఇస్తారో.. లేదో.. తెలియాలంటే.. అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఎదురుచూడాలి.

## అతనే నా ఫేవరేట్ తెలుగు హీరో: మహమ్మద్ సిరాజ్

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ తన ఫేవరేట్ సౌతిండియన్ యాక్టర్ అని టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ తెలిపాడు. ప్రభాస్ నటించిన బహుబలి సినిమా తన ఫేవరేట్ మూవీ అని పేర్కొన్నాడు. కరోనా లాక్ డౌన్ సమయంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో నిర్వహించిన ఓ చిట్‌చాట్‌లో సిరాజ్ ఈ విషయాలను వెల్లడించాడు.ఈ సెషన్‌లో అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సిరాజ్ ఆసక్తికర సమాధానాలు చెప్పాడు. అయితే ఫేవరేట్ సౌతిండియాన్ హీరో, మూవీ ఏంటిదని ఓ అభిమాని ప్రశ్నించగా.. సిరాజ్ ఏ మాత్రం ఆలోచించకుండా ప్రభాస్, 'బాహుబలి' సినిమా అని తెలిపాడు. తనకు బాహుబలి బిగినింగ్ చాలా ఇష్టమని చెప్పుకొచ్చాడు.రాజమౌళి దర్శకత్వంలో రెండు విభాగాలుగా తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కనక వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. భారతీయ చలనచిత్ర చరిత్రలోనే సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఈ సినిమాతో ప్రభాస్‌కు ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్‌ఫాలోయింగ్ లభించింది.బాలీవుడ్‌లో తనకు షారుఖ్ ఖాన్, రణ్‌వీర్ సింగ్ అంటే చాలా ఇష్టమని చెప్పిన సిరాజ్.. వారి చిత్రాలను ఎక్కువగా చూస్తానని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. ఇష్టమైన హీరోయిన్స్ గురించి మాత్రం సిరాజ్ వెల్లడించలేదు. షారుఖ్ ఖాన్ నటించిన 'చక్ దే ఇండియా' సినిమా అంటే తనకు చాలా ఇష్టమని చెప్పాడు. . ఈ సినిమాలోని దేశభక్తి, పోరాటస్ఫూర్తి తనను ప్రభావితం చేశాయని సిరాజ్ పేర్కొన్నాడు.ఇంగ్లండ్ పర్యటనలో మహమ్మద్ సిరాజ్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు అవసరం కాగా.. టీమిండియా గెలుపునకు నాలుగు వికెట్లు కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో సిరాజ్ మూడు వికెట్లు తీసి భారత్‌కు సంచలన విజయాన్నందించాడు. దాంతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 2-2తో సమం చేసుకుంది.



# రక్తపోటును తగ్గించి.. గుండె ఆరోగ్యాన్ని పెంచే సూపర్ టీ !



మందారం చెట్టు పూలు అందమైన రంగులతో ప్రసిద్ధి పొందినవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన గుణాలను కూడా కలిగి ఉన్నాయి. మందారం పువ్వు నుంచి తయారయ్యే మందారం టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ప్రాచీన ఆయుర్వేద, చైనీస్ వైద్య విధానాల్లో కూడా ఉపయోగించబడింది. మందారం టీ, దాని రుచికరమైన ఆమ్లత్వంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం ఒక పానీయం మాత్రమే కాదు, ఒక ఆయుర్వేద ఔషధం కూడా. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, మరియు ఇతర పోషకాలు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఇప్పుడు ఈ టీ తాగడం ద్వారా కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను పరిశీలిద్దాం: "అవోకాడోను ఆహారంలో చేర్చుకుంటున్నారా? ఒక్కసారి వీటిని దృష్టిలో పెట్టుకోవాల్సిందే.!" 1. రక్తపోటు నియంత్రణ మందారం టీ రక్తపోటును తగ్గించే గుణాలను కలిగి ఉంది. దీనిలో ఉండే యాంటీహైపర్టెన్సివ్ లక్షణాలు, రక్తపోటు స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. అనేక పరిశోధనలు మందారం టీ తాగడం వల్ల రక్తపోటు నియంత్రణ సులభం అవుతుందని నిరూపించాయి. 2. గుండె ఆరోగ్యం ఈ టీ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల గుండెకు చాలా మంచిది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. హృదయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 3. బరువు తగ్గడం మందారం టీ జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వు కణాలను కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మటాబాలిజంను పెంచి, శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలను తగ్గించడానికి సహాయపడతాయి. "ఖాళీ కడుపుతో ఈ పండ్లు తింటున్నారా? .. అయితే తిప్పలే..!! " 4. డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. మందారం పువ్వులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్ కారణంగా జరిగే కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. 5. జీర్ణవ్యవస్థ మెరుగుదల మందారం టీ జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. ఇది ప్రేగుల శుభ్రతను మెరుగుపరచి, జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది.ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని నిరోధిస్తుంది. మందారం టీని గుండ్రంగా తాగడం ద్వారా మలమూత్ర సమస్యలు తగ్గుతాయి. ఇది శరీరానికి డీటాక్సిఫికేషన్ చేస్తుంది. 6. ఇమ్యూనిటీ పెంపు దీనిలో విటమిన్ అ శాతం ఎక్కువగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరాన్ని వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో కీలకంగా ఉంటుంది. మందారం టీ జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వు కణాలను కరిగించడానికి సహాయపడుతుంది. "మధుమేహం ఉన్నవారు ఉడికించిన చిలగడదుంపలు తినొచ్చా?. " 7. చర్మ ఆరోగ్యం మందారం టీ చర్మం మెరిసిపోవడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, ఆరోగ్యవంతమైన మరియు తేజోవంతమైన చర్మాన్ని అందిస్తాయి. 8. ఒత్తిడి తగ్గింపు ఈ టీ తాగడం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది సహజమైన నరాల శాంతికారకంగా పనిచేస్తుంది, రాత్రిళ్లు మంచి నిద్ర కోసం ఇది ఉపయోగపడుతుంది. 9. హార్మోన్ల సమతుల్యత మందారం టీ మహిళల హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మాసికధర్మం సమస్యల వల్ల కలిగే అసౌకర్యాలను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. తయారీ విధానం మందారం టీ తయారు చేయడం చాలా సులభం. ఒక కప్పు నీళ్లలో మందారం పువ్వులను మరిగించాలి. సుమారు 5 నిమిషాల పాటు దాన్ని ఆవిరి రాకుండా మూతపెట్టి ఉంచాలి. తరువాత దాన్ని ఫిల్టర్ చేసి, రుచికి తేనె కలుపుకోవచ్చు. అయితే మందారం టీని అధిక పరిమాణంలో తీసుకోవడం మంచి కాదు. గర్భిణీ మహిళలు లేదా మందులు తీసుకుంటున్న వారు డాక్టర్ సలహా తీసుకోవాలి. మందారం టీ తాగడం ద్వారా మీరు ఆరోగ్యంగా,ఉల్లాసంగా ఉండవచ్చు. ఫలితాల కోసం ఇది ఆరోగ్యకరమైన జీవన శైలిలో భాగంగా మిళితమవ్వాలి.

# నెల రోజులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగితే?

కరివేపాకులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఎముకలను బలపరుస్తాయి , రక్తాన్ని శుద్ధి చేస్తాయి . కరివేపాకు నీరు అనేది ఆరోగ్యకరమైన అనేక గుణాలను కలిగి ఉంటుంది. ప్రతి రోజూ ఖాళీ కడుపుతో దీన్ని త్రాగడం ద్వారా శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. శరీరంలో వివిధ రకాల సమస్యలను తొలగించి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. 1. జీర్ణవ్యవస్థకు మేలు: కరివేపాకు నీరు జీర్ణ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పోష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. కరివేపాకులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. "లోబీపీ ఎందుకు వస్తుంది? తగ్గాలంటే ఏం చేయాలి? " 2. లివర్ డిటాక్సిఫికేషన్: కరివేపాకులో ఉండే న్యూట్రియంట్లు లివర్‌ను డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. ఇది లివర్‌ను శక్తివంతంగా ఉంచుతుంది మరియు వృథా పదార్థాలను శరీరం నుండి బయటకు పంపిస్తుంది. 3. బరువు తగ్గడానికి: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు త్రాగడం ద్వారా శరీరంలో మెటబాలిజం పెరుగుతుంది. ఇది కొవ్వు పెరుగుదలను నియంత్రిస్తుంది మరియు శరీరంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. 4. రక్తం శుభ్రపరచడం: కరివేపాకు నీరు రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో విషతుల్య పదార్థాలను తొలగించి చర్మానికి మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. "ఉసిరికాయను తేనెలో నానబెట్టి ఉదయాన్నే తింటే?" 5. షుగర్ నియంత్రణ: డయాబెటిక్ వ్యక్తుల కోసం ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కరివేపాకులో ఉండే సహజ మూలికా గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి. 6. జుట్టు ఆరోగ్యం: కరివేపాకులో ఉండే ప్రోటీన్లు మరియు విటమిన్లు జుట్టు వృద్ధికి సహాయపడతాయి. కరివేపాకు నీరు త్రాగడం ద్వారా జుట్టు నల్లగా, ఆరోగ్యంగా మారుతుంది. 7. హృదయ ఆరోగ్యం: కరివేపాకు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గుండెపోటు వంటి సమస్యలను నివారించడంలో ఉపకరిస్తుంది. "మేక గుండెకాయను ఎప్పుడైనా తిన్నారా?" కరివేపాకు నీరు తయారీ విధానం: కొన్ని తాజా కరివేపాకు ఆకులను తీసుకుని శుభ్రంగా కడగాలి. నీటిలో వడగట్టి బాగా మరిగించండి. నీటిని గోరువెచ్చగా చేసి ఖాళీ కడుపుతో త్రాగండి. ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు త్రాగడం ఒక సహజ మరియు సురక్షితమైన ఆరోగ్య పద్ధతి. ఇది శరీరానికి ఆంతరంగికంగా శక్తిని అందించి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అధికంగా కరివేపాకు నీరు తాగడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మితంగా తాగడం మంచిది. దీన్ని తరచూ ఉపయోగించే ముందు వైద్యనిపుణుడిని సంప్రదించడం మంచిది.





# అవోకాడోను ఆహారంలో చేర్చుకుంటున్నారా? ఒక్కసారి వీటిని దృష్టిలో పెట్టుకోవాల్సిందే.!

అవోకాడో, "సూపర్ ఫుడ్"గా ప్రసిద్ధి చెందిన ఫలంగా, పోషకాలతో నిండిన అద్భుతమైన పండు. దీన్ని వెన్నపండు. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధిరంగా ఉంటాయి. దీన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చు.1. గుండె ఆరోగ్యానికి మేలు అవోకాడోలో ఉండే మోనోసేచురేటెడ్ ఫ్యాట్స్ (ముఖ్యంగా ఒలిక్ ఆమ్లం) హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడతాయి. అలాగే, పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో మేలు చేస్తుంది.కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?"కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?". జీర్ణవ్యవస్థకు సహాయపడుతుందిఅవోకాడోలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించడమే కాకుండా, ప్రొబయోటిక్స్‌ను ప్రోత్సహించే మైనరల్స్‌ను అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది3. చర్మం, జుట్టు ఆరోగ్యం కోసంఈ పండులో ఉండే విటమిన్ ఇ మరియు అ, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి చర్మానికి తేలికైన మృదుత్వాన్ని అందించడంలో, వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే, జుట్టు రాలడాన్ని నియంత్రించి, జుట్టుకు మెరుపు తెస్తాయి.4. కంటి ఆరోగ్యం మెరుగుపరుస్తుందిఅవోకాడోలోని ల్యూటిన్ మరియు జియాక్సాంతిన్ అనే ఫైటోకెమికల్స్ కంటి ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమైనవి. ఇవి కంటి కంటర్రం మరియు వయసుతో వచ్చే మాక్యులర్ డిజెనరేషన్ సమస్యలను నివారించగలవు.ఒనీనిణ ఒతిటవ: పెళ్లి, బీరుపై 105 ఏళ్ల బామ్మ కీలక కామెంట్స్.. లాంగ్ లైఫ్ సీక్రెట్స్ రివీల్"ఒనీనిణ ఒతిటవ: పెళ్లి, బీరుపై 105 ఏళ్ల బామ్మ కీలక కామెంట్స్.. లాంగ్ లైఫ్ సీక్రెట్స్ రివీల్". బరువు తగ్గడంఅవోకాడో తినడం శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వులను అందించడమే కాకుండా, తృప్తిని కలిగించి భోజనం తినే కోరికను తగ్గిస్తుంది. ఇది బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది.6. ఎముకల బలాన్ని పెంచుతుందిఇందులో ఉండే విటమిన్ ఐ, క్యాల్షియం శరీరంలో మెరుగ్గా గ్రహించబడేందుకు సహాయపడుతుంది. ఇది ఎముకల బలాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.7. గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి మేలుఅవోకాడోలోని ఫోలేట్ (విటమిన్ ః9) గర్భిణీ స్త్రీల కోసం అత్యంత ముఖ్యమైన పోషకం. ఇది పిండం ఆరోగ్యం మరియు మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది.అమ్మ బాబోయ్.. టూత్‌పేస్ట్ వాడితే ఇన్ని అనర్థాలా? "అమ్మ బాబోయ్.. టూత్‌పేస్ట్ వాడితే ఇన్ని అనర్థాలా? "8. డయాబెటిస్ నియంత్రణఅవోకాడోలో ఉండే ఫైబర్ మరియు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి, ఇది డయాబెటిక్ రోగులకు ఎంతో మేలు చేస్తుంది.అవోకాడోను తీసుకునే సరైన విధానంఅవకాడోను సలాడ్స్‌లో కలిపి తీసుకోవచ్చు. స్మూతీల్లో, టోస్ట్ లేదా శాండ్‌విచ్‌లో మకాణంగా ఉపయోగించుకోచ్చు. అవోకాడోను మెత్తగా చేసి, ఉప్పు, మిరియాలు, లైమ్ రసం, మరియు ఇతర మసాలాలతో కలిపి గ్వాకామోలే తయారు చేసుకోవచ్చు. అవోకాడో అధికంగా తీసుకోవడం కొన్నిసార్లు వెయిట్ గెయిన్ లేదా జీర్ణ సంబంధిత సమస్యలకు కారణమవుతుందని, మితంగా తీసుకోవడం మంచిది.



# బంగాళదుంపతో చేసిన సమోసా తింటున్నారా?

సమోసా అంటే వినగానే నోరూరించే భారతీయ స్నాక్‌గా ప్రసిద్ధి చెందింది. ఇందులో ప్రధానంగా బంగాళదుంప, మసాలాలు, మరియు మైదా పిండి పుట్టు ఉపయోగించబడతాయి. బంగాళదుంపతో చేసిన సమోసా అంటే ఎవరికైనా నోరూరించే స్నాక్. క్రిస్పీ కవర్‌లో మసాలాదారు బంగాళదుంప



స్టఫింగ్ అద్భుతమైన కలయిక. అయితే, రోజూ తినే ఆహారంలో భాగంగా సమోసాను ఎంచుకోవడం ఎలాంటి ప్రభావం చూపుతుంది? దీని గురించి మనం వివరంగా తెలుసుకుందాం. సమోసాల చరిత్ర: సమోసాల మూలాలు పర్షియా లేదా ఆధునిక ఇరాన్‌కు చెందినవిగా భావిస్తారు. భారతదేశంలో మొఘల్ రాజుల కాలంలో సమోసాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఆ తర్వాత భారతీయ రుచికి అనుగుణంగా మార్పులు చేర్పులు జరిపి, ఇప్పుడు సమోసాలు భారతీయ వంటకాలలో ఒక భాగంగా మారిపోయాయి. "చింతచిగురు చికెన్ తింటున్నారా?" సమోసాలోని పోషక విలువలు, ప్రయోజనాలు: సమోసా చాలా రుచికరమైన స్నాక్. ఇది చాలా మందికి ఇష్టమైన ఆహారం. బంగాళదుంపల వల్ల సమోసాలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఈ సమోసాను వేయించడం వల్ల కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అధిక కొవ్వులు బరువు పెరగడానికి కారణమవుతాయి. దీనిలో ప్రోటీన్లు తక్కువగా ఉంటాయి. బంగాళదుంపల్లో కొన్ని విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. అయితే, వేయించే ప్రక్రియలో చాలా వరకు నాశనమవుతాయి. సమోసా తినడం వల్ల కలిగే అప్రయోజనాలు: సమోసాలో కొవ్వు మరియు కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. సమోసాలోని కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. దీనిలో అధిక కొవ్వు పదార్థాలు హృదయ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. ఎక్కువగా మసాలా ఉండే సమోసా జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. సమోసాలో అవసరమైన పోషకాలు తక్కువగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది పోషకలోపానికి దారితీస్తుంది. అంతే కాకుండా సమోసా పుట్టు సాధారణంగా మైదాతో తయారు చేస్తారు. మైదా జీర్ణవ్యవస్థకు సహజమైనది కాకపోవడం వల్ల దీన్ని తరచూ తినడం మానవ ఆరోగ్యానికి హానికరం. సమోసాలో ఉపయోగించే నూనెలు ఒఆఒ (ఖరాబైన కొలెస్ట్రాల్)ను పెంచే అవకాశాలు ఉన్నాయి, ఇది హృదయ సంబంధిత సమస్యలకు దారితీస్తుంది ఎవరు గెలిచారో చూడండి ।ానివతినిటతిజీ ఎవశ్రీబీణబీ 5 5 ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు: బంగాళదుంపలతో పాటు కూరగాయలను కలిపి స్టఫింగ్ చేస్తే పోషక విలువలు పెరుగుతాయి. గోధుమ పిండి బదులు మొక్కజొన్న పిండితో చేసినవి ఆరోగ్యకరంగా ఉంటాయి. వేయించిన బదులు బేక్ చేస్తే కొవ్వు తగ్గుతుంది. "మేక గుండెకాయను ఎప్పుడైనా తిన్నారా?" బంగాళదుంప సమోసా చాలా రుచికరమైన స్నాక్ అయినప్పటికీ, దీనిని తరచూ తినడం ఆరోగ్యానికి హానికరం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం, సమోసాకు బదులుగా కూరగాయలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం మంచిది. ఏదైనా ఆహారాన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, ఆహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# లోబీపీ ఎందుకు వస్తుంది? తగ్గాలంటే ఏం చేయాలి?

లోబీపీ లేదా హైపోటెన్షన్ అనేది రక్తపోటు స్థాయి సాధారణ పరిమితుల కంటే తక్కువగా ఉంటే ఏర్పడే పరిస్థితి. ఇది చాలా మందిలో కనిపించే సమస్య. సాధారణ రక్తపోటు 120/80 ఎఎఊఠ గా ఉంటుంది. దీనిలో 90/60 ఎఎఊఠ కంటే తక్కువగా ఉంటే దానిని లోబీపీగా పరిగణిస్తారు. ఇది కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం కలిగిస్తుంది. లోబీపీకి కారణాలు శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల డీహైడ్రేషన్‌ను దారితీస్తుంది. దీని వల్ల రక్తపోటు తగ్గిపోతుంది. పోషక లోపాలు కూడా లోబీపీకి కారణమవుతాయి. ముఖ్యంగా ఐరన్, విటమిన్ ః12, ఫోలిక్ యాసిడ్ తక్కువగా ఉండడం వల్ల రక్తహీనత, దాంతోపాటు లోబీపీ కూడా వస్తుంది. ఆకస్మికంగా నిల్చోవడం లేదా శరీర ద్రవాలు తగ్గించడం వల్ల రక్తప్రసరణలో లోపం కలుగుతుంది. క్షతగాత్రం లేదా శస్త్రచికిత్సల వల్ల అధిక రక్తనష్టం జరిగితే రక్తపోటు పడిపోతుంది. థైరాయిడ్ సమస్యల వల్ల లేదా అడ్రినల్ గ్రంధి సరిగా పనిచేయకపోవడం వల్ల లోబీపీ కలగవచ్చు. కొన్ని రకాల మందులు, డయూరెటిక్ మందులు తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. "బీరకాయలతో ఆరోగ్యానికి బోలెడు లాభాలు!" లోబీపీ లక్షణాలు లోబీపీ వల్ల ప్రధానంగా తల తిరుగడం, అలసట, మగత, గుండె వేగం తగ్గడం , బలహీనత, చల్లగా ఉండే చర్మం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు పట్టడం , వికారం, వాంతులు , అపస్మారం స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. లోబీపీ తగ్గించడానికి చర్యలు లోబీపీ ఉన్నవారు రోజుకు 8-10 గ్లాసుల నీరు తాగడం చాలా ముఖ్యం. సోడియం తక్కువగా ఉన్నప్పుడు రక్తపోటు తగ్గుతుంది. లావణ్యం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తినండం మంచిది. చల్లని పరిస్థితుల్లో లేదా అలసట అనిపించినప్పుడు వేడి కాఫీ తాగడం ఉపశమనం కలిగిస్తుంది.




# ప్రశంసలే కాదు, లాభాల్లో వాటా కూడా



సినిమా నిర్మాణమనేది అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఏ నిర్మాత అయినా గొప్ప సినిమా చేస్తున్నామనే నమ్మకం, ఆలోచనతోనే అందులోకి దిగుతారు. కానీ కొన్నిసార్లు వారి ఆలోచనలు, నమ్మకాలు తప్పని నిరూపిస్తూ సినిమాలు ఫ్లాపులుగా నిలిస్తే, మరికొన్ని సార్లు మాత్రం ఊహించని విధంగా సినిమా బ్లాక్ బస్టర్ అయి నిర్మాతలకు కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. సక్సెస్‌ఫుల్ నిర్మాతగా కూడా.. అయితే అలా వచ్చిన లాభాలు నిర్మాతలకే ఉంటాయి తప్పించి చిత్ర యూనిట్ కు అందులో ఎలాంటి షేర్ ఉండదు. కానీ మలయాళ నటుడు, నిర్మాత దుల్కర్ సల్మాన్ ఈ విషయంలో కొత్త మార్పు తీసుకొస్తున్నారు. దుల్కర్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. మలయాళ ఇండస్ట్రీలోని సెన్సేషనల్ నటుల్లో ఆయన కూడా ఒకరు. దుల్కర్ కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా పలు సినిమాలు చేస్తూ ఉంటారు.భారీ లాభాలను అందుకున్న లోకా ఆయనకు సినిమాపై ఉన్న అభిరుచి, అతన్ని మంచి సినిమాలు చేసేలా చేస్తుంది. దుల్కర్ బ్యానర్ నుంచి తాజాగా వచ్చిన లోకా: పార్ట్1- చంద్ర బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ గా నిలిచింది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమా మంచి లాభాలను అందుకుంది. అయితే లోకా సక్సెస్ కేవలం తనది మాత్రమే కాదని, చిత్ర యూనిట్ లోని ప్రతీ ఒక్కరిదీ అని దుల్కర్ మొదటి నుంచి ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. చిత్ర యూనిట్ తో లాభాలను పంచుకుంటా కేవలం ప్రశంసలతో ఆగకుండా సినిమా లాభాలను కూడా చిత్ర యూనిట్ తో షేర్ చేసుకోవాలనుకుంటున్నట్టు దుల్కర్ అనౌన్స్ చేశారు. సాధారణంగా నిర్మాతలెవరైనా సరే లాభాలొస్తే వాటిని చిత్ర యూనిట్ తో షేర్ చేసుకోరు. కానీ దుల్కర్ మాత్రం అందరికీ తన లాభాల్లో షేర్ ఇస్తానని చెప్పి ఆశ్చర్యపరిచారు. లోకా కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి వర్క్ ఏశారని, సినిమాకు ఖర్చు పెట్టిన ప్రతీ పైసా స్క్రీన్ పై కనిపిస్తుందని, దానికి కారణం తన టీమ్ యే నని దుల్కర్ అన్నారు. కేవలం ఫస్ట్ పార్ట్ మాత్రమే కాదని, లోకా నుంచి తర్వాత ఇచ్చే సినిమాల లాభాలను కూడా సక్సెస్ కు రీజన్ అయిన తన టీమ్ తో షేర్ చేసుకుంటానని దుల్కర్ ప్రకటించారు. కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాను తెలుగులో సితార ఎంటర్టైన్మెంట్స్ రిలీజ్ చేసింది.

# శర్వానంద్ సినిమా ఎక్కడిదాకా వచ్చింది..?



టాలెంటెడ్ హీరో శర్వానంద్ చివరి సినిమా మనమే కూడా బాక్సాఫీస్ దగ్గర అంత బాగా పర్ఫార్మ్ చేయలేదు. తను ఎంచుకునే కథలు డిఫరెంట్ గా ఉంటున్నా కూడా ఎందుకో శర్వానంద్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయలేకపోతున్నాడు. ప్రస్తుతం శర్వానంద్ 3 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ 3 సినిమాలతో అయినా తిరిగి హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు. శర్వానంద్ చేస్తున్న సినిమాకు నారి నారి నడుమమురారి అనే టైటిల్ పెట్టారు. ఆ సినిమాలో శర్వానంద్ కి జోడీగా సం యుక్త మీనన్, సాక్షి వైద్య నటిస్తున్నారు. రాం అబ్బరాజు డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. సంపత్ నంది ఒక క్రేజీ సినిమా.. శర్వానంద్ నెక్ట్స ఒక రేసింగ్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమాను అభిలాష్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఐతే ఆ సినిమా షూటింగ్ ఎక్కడిదాకా వచ్చింది అన్న అప్డేట్ అయితే బయటకు రాలేదు.

ఇక శర్వానంద్న్ తో సంపత్ నంది ఒక క్రేజీ సినిమా చేస్తున్నాడు. పీరియాడిక మూవీగా రాబోతున్న ఈ సినిమాకు బోగి అనే టైటిల్ లాక్ చేశారు. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా రాబోతుంది. శర్వానంద్ కెరీర్ లో ఒక సూపర్ హిట్ సినిమా కోసం ఎదురుచూస్తున్నాడు. అందుకే రాబోతున్న 3 సినిమాల్లో 3 కూడా డిఫరెంట్ స్టోరీస్ తో డిఫరెంట్ జోనర్స్ ట్రై చేస్తున్నాడు. శర్వానంద్ ఫ్యామిలీ ఆడియన్స్ కోసం నారి నారి నడుమ మురారి వస్తుంది. ఇక రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా తో అడ్వెంచర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ ని టార్గెట్ చేస్తున్నాడు.బోగి సినిమాతో మాస్ యాక్షన్.. సంపత్ నంది బోగి సినిమాతో మాస్ యాక్షన్ అది కూడా పీరియాడికల్ కథ కాబట్టి సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ సినిమాలు శర్వానంద్ కోరుకుంటున్న సూపర్ హిట్ అందిస్తాయనే అనిపిస్తుంది. యువ హీరోల్లో మాస్ స్టామినా ఉండి సరైన సక్సెస్ లు లేక కెరీర్ లో వెనకపడ్డాడు శర్వానంద్. అతనికి ఒక మంచి జోష్ ఇచ్చే హిట్ వస్తే తప్పకుండా శర్వా కెరీర్ ట్రాక్ ఎక్కే ఛాన్స్ ఉంటుంది. కథల ఎంపికలో కొత్తదనం కోరుకునే శర్వానంద్ రాబోతున్న సినిమాలతో కూడా తన మార్క్ స్పెషాలిటీ చూపించాలని ఫిక్స్ అయ్యాడు. అంతేకాదు శర్వానంద్ మాస్ క్యాలిబర్ ఏంటో చూపించేలా బోగిని అంచనాలకు మించి ఉండేలా చేస్తున్నారట. సంపత్ నంది కూడా ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ మెగా ఫోన్ పట్టుకుంటున్నాడు కాబట్టి సినిమా నెక్ట్స లెవెల్ లో ఉంటుందని అంటున్నారు. శర్వానంద్ ఈ 3 సినిమాలు నెక్ట్స ఇయర్ రిలీజ్ ప్లానింగ్ ఉంది. 2026 శర్వానంద్ కి బిగ్ ఇయర్ అని చెప్పొచ్చు. రాబోతున్న 3 సినిమాల్లో రెండు హిట్ అయినా కూడా శర్వా కెరీర్ మళ్లీ ఊపందుకున్నట్టే లెక్క.

# ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట

మెగాస్టార్ చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా కుర్ర హీరోలకు సమానంగా వరుస సినిమాలను లైన్ లో పెట్టి చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ విశ్వంభర షూటింగ్ ను పూర్తి చేసిన చిరూ, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ ఆ అంచనాలకు తగ్గట్టే అనిల్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, రీసెంట్ గా చిరూ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అనిల్ ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తుండగా, తాజాగా చిత్ర యూనిట్ మన శంకరవరప్రసాద్ గారుకి సంబంధించిన అప్డేట్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేసింది. పండక్కి విజువల్ ట్రీట్ గ్యారెంటీ ఆల్రెడీ కేరళలో షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కు రెడీ అయింది. సెప్టెంబర్ 5 నుంచి 19 వరకు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని, ఈ షెడ్యూల్ లో రెండు సాంగ్స్ ను షూట్ చేయనున్నారని, ఈ రెండు పాటలూ రికార్డుల పరంగా మోత మోగించడం ఖాయమని, 2026 సంక్రాంతికి మెగా ఫ్యాన్స్ కు విజువల్ ట్రీట్ తో పాటూ ఫుల్ మీల్స్ ఖాయమని టీమ్ పేర్కొంది. నెక్ట్స సమ్మర్ లో విశ్వంభర అక్టోబర్ 5 నుంచి మొదలయ్యే షెడ్యూల్ లో వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని రీసెంట్ గా నిర్మాతల్లో ఒకరైన సాహు గారపాటి తెలిపారు. దీంతో పాటూ చిరూ నుంచి నెక్ట్స ఇయర్ విశ్వంభర కూడా రిలీజ్ కానుంది. బింబిసార డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా, నెక్ట్స ఇయర్ సమ్మర్ కు విశ్వంభరను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చిరూ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో సినిమాను లైన్ లో పెట్టారు.





# నాగార్జున రూటే కానీ.. నాగ చైతన్య సెపరేటు..!

అక్కినేని లెగసీ ముందుకు తీసుకెళ్తున్న మూడో తరం హీరో యువ సామ్రాట్ నాగ చైతన్య. తాత, తండ్రి నట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని నటుడిగా తనను తాను మలచుకుంటూ వస్తున్నాడు నాగ చైతన్య. జోష్ తో మొదలైన ఈ అక్కినేని హీరో కెరీర్ నేటితో 16 ఏళ్లు పూర్తి చేసుకుంది. జోష్ నుంచి తండేల్ వరకు నాగ చైతన్య కెరీర్ లో ఎన్నో ప్రయోగాలు చేశాడు. తొలి సినిమా జోష్ తోనే స్టూడెంట్ లైఫ్ ని వివరిస్తూ అతను చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా చేసింది. ంశ్రీబనీ ఖీవజీట – మూవీ రివ్యూ : మదరాసి ఇక ఏమాయ చేసావే సినిమాతో రొమాంటిక్ హిట్ అందుకుని అక్కినేని ఫ్యామిలీ రొమాంటిక్ ఇమేజ్ ని కొనసాగించాడు. ఏమాయ చేసావే నుంచి అటు రొమాంటిక్ ఎంటర్టైనర్ లతో పాటు మాస్ కమర్షియల్ సినిమాల్లో కూడా నటించాడు నాగ చైతన్య. ఐతే చైతు కెరీర్ ని టర్న్ తిప్పిన సినిమా మజిలి. సీరియస్ అండ్ ఎమోషనల్ రోల్స్ లో అతని మార్క్ ని చాటుతూ సక్సెస్ అందుకున్నాడు. లవ్ స్టోరీతో ఇంపాక్ట్.. లవ్ స్టోరీతో కూడా నాగ చైతన్య తన ఇంపాక్ట్ చూపించాడు. ఇక తండేల్ తో తన పర్ఫార్మెన్స్ తో ఆడియన్స్ చేత విజిల్స్ కొట్టించుకున్నాడు. నాగ చైతన్య ఇప్పుడు ఎలాంటి పాత్రలో అయినా చేయగలడు చేస్తాడు అనేలా ప్రూవ్ చేసుకుంటూ వచ్చాడు. అంతేకాదు చైతు కొన్ని సినిమాల్లో ప్రస్తావించే విషయాలు టెక్నికల్ గా చాలా వాల్యుబుల్ అనిపిస్తాయి. యుద్ధం శరణం సినిమాలో డ్రోన్ కెమెరా చూపించాడు.. ఆ తర్వాత అదే పంథాలో చాలా సినిమాలు వచ్చాయి. ఇక థాంక్యు సినిమాలో ఏఐ ప్రస్తావన చేశాడు. ఏఐ తో హ్యూమన్ హెల్త్ ఇష్యూస్ సాల్వ్ చేసే విషయం గురించి ప్రస్తావించాడు.



తండేల్ లో ఫిషర్ మెన్ లైఫ్ ని చూపించి.. పాకిస్తాన్ వెళ్లిన వాళ్లు ఎలా మళ్లీ ఇండియాకు వచ్చారో ఆ డేర్ నెస్ చూపించాడు. నాగ చైతన్య సవ్యసాచి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఆ సినిమాలో హ్యాండ్ సింద్రోం తో కనిపించాడు చైతన్య. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కానీ అటెంప్ట్ అందరినీ సర్ ప్రైజ్ చేసింది.అందరిలా రొటీన్ సినిమాలు చేస్తే స్పెషల్ ఏముంది. కొత్త కథలు.. తమ ఫ్యామిలీ లెగసీని కొనసాగించే కథలను ఎంపిక చేసుకోవడంలో ముందుంటాడు నాగ చైతన్య. తండేల్ తో నటుడిగా మరో పది మెట్లు ఎక్కేసిన నాగ చైతన్య నెక్ట్స తన 24వ సినిమా థ్రిల్లర్ జోనర్ లో చేస్తున్నాడు. విరూపాక్ష సినిమా చేసిన కార్తీక్ దండు డైరెక్షన్ లో ఈ సినిమా వస్తుంది. సినిమాలే కాదు విక్రం కుమార్ తో నాగ చైతన్య చేసిన ధూత వెబ్ సీరీస్ కూడా ఆడియన్స్ ని అలరించింది. సినిమాల్లో నటిస్తూ వెబ్ సీరీస్ లు చేస్తే మార్కెట్ మీద ఎఫెక్ట్ పడుతుంది లాంటి ఓల్డ్ పరామీటర్స్ ని బ్రేక్ చేస్తూ నాగ చైతన్య ధూత తో అదరగొట్టేశాడు. నాగార్జున టచ్ చేసిన అన్ని చేస్తూ.. చైతన్య ఫిల్మోగ్రఫీ చూస్తే రొమాంటిక్, యాక్షన్, మాస్, ఎమోషనల్ ఇలా నాగార్జున టచ్ చేసిన అన్ని చేస్తూ తనకంటూ కొత్త పంథా వెతుక్కుంటూ తన మార్గాన్ని తానే వేసుకుంటూ వెళ్తున్నాడు నాగ చైతన్య. 16 ఏళ్ల కెరీర్ లో నటుడిగా ఎన్నో ప్రశంసలు.. సక్సెస్ లు.. ఫెయిల్యూర్స్.. అవార్డులు.. రివార్డులు.. హిట్టు సినిమాలు.. ఫ్లాపైన బొమ్మలు.. జర్నీ మొదలు పెట్టిన టైం లో నాగ చైతన్య ఏం ఆలోచించాడో కానీ తన ప్రతిభతో అక్కినేని వారసుడిగా నట వారసుడిగా ఇంకా మరెన్నో చేయాల్సి ఉందని గుర్తించాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**